# న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

TGBIL/25/A0887

# NYAYAMITHRA NEWS

సంపుటి : 1 సంచిక : 34 హైదరాబాద్ ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి శనివారం, జూలై 12, 2025 వెల : 5/- పేజీలు : 8

VOLUME : 1 ISSUE NO:34 HYDERABAD EDITOR : KANDADI MAHENDER REDDY Saturday,july,12,2025 Rs.5/- PAGES : 8



న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

– ఎడిటర్ డెస్క్ - 9490617666


# మోదీ రిటైర్మెంట్ గురించే

## ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలంటూ కాంగ్రెస్ పోస్టు

**న్యూఢిల్లీ:** రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది.మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. '75 ఏళ్లు వచ్చాయంటే దాని అర్థం మీరు తప్పుకుని ఇతరులకు అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది' అని అన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారని గుర్తుచేశారు. '75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే నిర్దిష్ట వయసుకు మనం చేరుకున్నామని అర్థం. మనం హుందాగా పక్కకు తప్పుకుని వేరే వాళ్లకు పనిచేసే అవకాశం ఇవ్వాలి' అని పింగ్లే చెప్పేవారని అన్నారు.మోదీ, మోహన్ భాగవత్ 1950 సెప్టెంబర్‌లో జన్మించారు. భాగవత్ 11న, మోదీ 17న పుట్టారు. రిటైర్మెంట్ వయసుపై భాగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ సోషల్ మీడియా 'ఎక్స్'లో స్పందించారు. 'పలు



అవార్డులు తీసుకుని విదేశాల నుంచి తిరిగి వస్తున్న మోదీకి లభించిన స్వాగతం చూడండి. ఈ ఏడాది సెప్టెంబర్ 17 నాటికి 75 ఏళ్లు పూర్తవుతాయని మోదీకి ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేశారు. భాగవత్‌కు కూడా సెప్టెంబర్ 11వ తేదీకి 75 ఏళ్లు పూర్తవుతాయని మోదీ గుర్తుచేయాలి' అని ఆయన ట్వీట్ చేశారు. ఇటు మోదీ, అటు భాగవత్ ఇద్దరూ బ్యాగులు సద్దుకుని ఆఫీసు వదిలిపెట్టాలంటూ కాంగ్రెస్ మరో నేత పవన్ ఖేర అన్నారు. కాగా, శివసేన యూబీటీ నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ, 75 ఏళ్లు రాగానే గతంలో పలువురు సీనియర్ నేతలకు ఉద్వాసన చెప్పిన నిబంధననే మోదీ తనకు కూడా వర్తింపజేసుకోవాలని అన్నారు. ఎల్.కె.అద్వాణి, మురళీ మనోహర్ జోషి, జస్వంత్ సింగ్ వంటి నాయకులను 75 ఏళ్లు వచ్చాయంటూ బలవంతంగా మోదీ రిటైర్ చేయించారని, అదే నిబంధన ఇప్పుడు ఆయన కూడా పాటిస్తారా అనేది చూడాలని అన్నారుమోదీ గత మార్చిలో నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. దీంతో మోదీ రిటైర్మెంట్ అంశం చర్చించేందుకు వెళ్లారంటూ వార్తలు వచ్చాయి. అయితే మోదీ రిటైర్మెంట్ ఊహాగానాలను 2023లోనే కేంద్రం హోం మంత్రి అమిత్‌షా తోసిపుచ్చారు. 2029 వరకూ మోదీనే నాయకత్వం వహిస్తారని చెప్పారు. బీజేపీ రాజ్యాంగంలో అసలు రిటైర్మెంట్ అనేది లేదని చెప్పారు.

# రోహిత్ వేముల ఆత్మహత్యకు

## రామచందర్ రావే కారణం. భట్టి ఫైర్

**న్యూఢిల్లీ,జులై 11:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డీడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భట్టి.రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహ



రిస్తోందని మండిపడ్డారు. దళి తులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహ రించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు.

# టీటీడీలో 1000 మంది

## అన్యమత ఉద్యోగులు దీనిపై దర్యాప్తు చేపట్టాలి



**తిరుపతి:** తిరుమల తిరుపతి దేవస్థానంలో సుమారు 1000 మంది హిందూయేతర మతస్థులు పనిచేస్తున్నారని కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. వెంకటేశ్వరస్వామిపై విశ్వాసం లేని వారు, సనాతన ధర్మాన్ని పాటించలేని వారు టీటీడీలో ఎలా ఉద్యోగం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ గతంలో అన్యమతస్థులను రిక్రూట్ చేసుకున్నా, ఇంకా ఎందుకు మార్పులు తీసుకురావడం లేదని ఆయన అడిగారు. తిరుపతిలో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన ఈ ప్రశ్నలు వేశారు.టీటీడీ వ్యవస్థలో నిగూఢమైన సమస్యలు ఎన్నో ఉండవచ్చు అని, కానీ ఉద్యోగుల అంశంలో విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న అన్యమత భక్తులు ఆ దేవ దేవుడి పట్ల తమ నమ్మకాన్ని డిక్లేర్ చేయాల్సి ఉంటుందన్నారు. కానీ ఎలా వెయ్యి మంది హిందూయేతరులు టీటీడీలో జాబ్ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

# కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారికి

## బిగ్ అలర్ట్ రేవంత్ సర్కార్ కీలక ప్రకటన

**హైదరాబాద్ :** ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఇప్పటికే తెలంగాణ వ్యాప్త ంగా అన్ని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మం జూరు చేసింది.. ఈ క్రమంలోనే.. రేవంత్ సర్కార్.. కొత్తగా మంజూరైన వారికి రేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఫిక్స్ చేసింది. సీఎం రేవంత్ రెడ్డి.. ఈ నెల 14న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిం చనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ నెల 14న జరుగనుంది. దీంతో తెలంగాణలో 11.3 లక్షల మంది పేదలకు లబ్ధి చేకూరనుంది. వీటితో రేషన్ కార్డుల సంఖ్య తెలంగాణలో 94.72 లక్షలకు చేరింది. కొత్త రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తుంగతుర్తిలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.అయితే.. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరుగు



తుందని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎప్పుడైనా తెల్లరేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే 13 వేల కోట్లతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. కాగా.. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తుంగతు ర్తితోపాటు.. రాష్ట్ర వ్యాప్తంగా అదే రోజు ప్రారం భం కానుంది.. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలు, మండలాల వారీగా పంపిణీ చేయను న్నారు. ఇప్పటికే.. కొత్తగా రేషన్ కార్డు కోసం అప్లై చేసిన వారికి కూడా అధికారులు పూర్తి స్థాయి పరిశీలన అనంతరం మంజూరు చేస్తారని పేర్కొంటున్నారు.

# స్థానిక' ఎన్నికల్లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 2018 చట్టానికి సవరణలతో ఆర్డినెన్స్ తీసుకురావాలని తీర్మానించింది. బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ఉద్దేశించిన బిల్లును శాసనసభ ఆమోదించి, గవర్నర్, కేంద్రానికి పంపినప్పటికీ దాని ఆమోదానికి కేంద్రం అనేక అడ్డంకులు సృష్టిస్తోందని కేబినెట్ భేటీ తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఈ కారణంగానే ఆర్డినెన్స్ తేవాలని నిర్ణయించినట్టు తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంపు అమలుకు భవిష్యత్‌లో ఏ అడ్డంకులు రాకుండా అడ్వకేట్ జనరల్ సలహాలు తీసుకున్నట్టు తెలిపారు.సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్‌గా,



ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ ఛైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా పరిగణించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా అమిటీ, సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ ప్రైవేట్ విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా ఇచ్చేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. అమిటీ యూనివర్సిటీలో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం అడ్మిషన్లకు అవకాశం కల్పించాలనే నిబంధనను ప్రభుత్వం విధించింది. సంగారెడ్డి జిల్లాలో జిన్నారం, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలో చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు ఆమోదం తెలిపింది.

### నాకు హైకమాండ్ నుంచి పూర్తి మద్దతు ఉంది

# సీఎం మార్పుపై సిద్ధరామయ్య

**కర్ణాటక:** కర్ణాటక లో ముఖ్యమంత్రి ని కాంగ్రెస్ అధిష్ఠానం మారుస్తుందని, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను సీఎంను చేస్తారంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో నాయకత్వ మార్పు ఉండదని, తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని స్వయంగా సీఎం సిద్ధరామయ్య స్పష్టం చేసిన ప్పటికీ దీనిపై చర్చ మాత్రం ఆగడం లేదు. ఈ అంశంపై సిద్ధరామయ్య తాజాగా మరోసారి స్పందించారు. కాంగ్రెస్ హైకమాండ్ నుంచి తనకు పూర్తి మద్దతు ఉందని పేర్కొన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ హైకమాండ్‌తో సిద్ధరామయ్య ఇవాళ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భేటీ అనం తరం మీడియాతో మాట్లాడారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ అగ్ర



నాయకుల పూర్తి మద్దతు తనకు ఉందని పేర్కొన్నారు. 'నాయకత్వ మార్పు అం శం హైకమాండ్ వద్ద లేదు. భేటీలో దాని గురి ంచి చర్చ జరగలేదు. గాంధీలు సహా కాంగ్రెస్ అగ్ర నాయకుల పూర్తి మద్దతు నాకు ఉంది. వారి మద్దతు లేకుంటే నేను సీఎం పదవిలో ఉండేవాడిని కాదు' అంటూ చెప్పుకొచ్చారు.

# ఇంజనీరింగ్ కోర్సుల ఫీజు పెంపుకు సీబీఐటీ కి హైకోర్టు అనుమతి

**హైదరాబాద్, జులై 11:** సాధారణంగా రాష్ట్రంలో ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ వృత్తివిద్య కళాశాలల్లో ఫీజులను మూడేళ్లకోసారి (బ్లాక్ పీరియడ్) సవరిస్తారు. టీఏఎఫ్ఆర్సీ ఆయా కాలేజీల ఆదాయ, వ్యయాల లెక్కలను పరిశీలించి కొత్త ఫీజులను ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. గత బ్లాక్ పీరియడ్ (2022–25) ముగిసింది. దీంతో 2025–26 విద్యా సంవత్సరం నుంచి కొత్త ఫీజులు అమల్లోకి రావాల్సి ఉంది. దీనికి సంబంధించి టీఏఎఫ్ఆర్సీ కాలేజీల నుంచి ప్రతిపాదనలు తీసుకుని, ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. కానీ పెరిగిన ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. కాలేజీల ప్రతిపాదనలను పరిశీలించి, కొత్త ఫీజులను ఖరారు చేస్తామని చెబుతూ.. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ సిఫార్సుల మేరకు ఈ ఏడాదికి మాత్రం పాత ఫీజులను కొనసాగించాలని ఉన్నత విద్యాశాఖ జూన్ 30న జీవో 26ను జారీచేసింది. అయితే ఫీజులు పెంచకుంటే ఆర్థికంగా ఇబ్బంది ఎదురవుతుందని, టీఏఎఫ్ఆర్సీ నిర్ణయించిన మేరకు ఫీజుల వసూలుకు అనుమతించాలని కోరుతూ.. ఉన్నత విద్యా శాఖ జూన్ 30న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు 26ను సవాలు చేస్తూ %జదీ×ు% దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారించింది.ఫీజు పెంపుదల కోరుతూ గురువారం లంచ్ మోషన్‌గా అనేక ఇంజనీరింగ్ కళాశాలలు దాఖలు చేసిన మరో



బ్యాచ్ పిటిషన్లలో, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం వరకు నిర్ణయం తీసుకోకుండా, కౌన్సెలింగ్ ప్రారంభమైన సమయానికి జీఓ జారీ చేయకుండా టిఎఎఫ్ఆర్‌సి, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రకమైన జాప్యం ప్రతి యేటా కొనసాగుతోందని, అందుకే కళాశాలలు ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టుకు వెళుతున్నట్లు జస్టిస్ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. అమెరికా, కెనడా, చిన్న దేశాలు కూడా ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉచిత విద్యను క్రమబద్ధమైన ప్రణాళికతో ఎలా అందిస్తున్నాయో మనం తెలుసుకోవాలన్నారు. గడువు వచ్చే వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోని విధంగా మన వ్యవస్థ అభివృద్ధి చెందిందని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు గురునానక్, గోకరాజు రంగరాజుతోపాటు 11 ఇతర కళాశాలలు26 ను సవాలు చేస్తూ గురువారం లంచ్ మోషన్ పిటిషన్లను దాఖలు చేశాయి.ఈ కళాశాలలు డిసెంబర్ 2024 చివరి నాటికి తమ ప్రతిపాదనలను పంపినప్పటికీ, జూన్ 30 వరకు ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని జస్టిస్ లక్ష్మణ్ ప్రశ్నించారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలోని 15 మంది సభ్యుల ఇన్ని రోజులు ఏం చేస్తోందని న్యాయమూర్తి ప్రశ్నించారు. కళాశాల యాజమాన్యాలు మౌనం వహించడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకునేలా క్రమం తప్పకుండా చర్యలు తీసుకోకపోవడాన్ని న్యాయమూర్తి ప్రశ్నించారు. చివరి నిమిషం వరకు వేచి ఉండి, ఫీజు పెంపు కోసం కౌన్సెలింగ్ సమయంలో అత్యవసరంగా లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలు చేస్తూ హైకోర్టుకు వస్తున్నారు. ఫీజు పెంచాలా వద్దా అని తెలుసుకోవడం కోర్టు విధి కాదని న్యాయమూర్తి అన్నారు. కళాశాలల తరపున వాదించిన సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్, కళాశాలలు డిసెంబర్ 2024లో ప్రతిపాదనను పంపాయని, మార్చిలో ఫీజు కమిటీని ఏర్పాటు చేశాయని వాదించారు. కమిటీ ప్రతిపాదనలను అంగీకరించిందని కూడా ఆయన వాదించారు. కోర్టు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నాటికి ప్రతిపాదనలు, కమిటీ సమావేశ వివరాలను అందించింది.

### గోల్కొండ కోటలో

# అమ్మకు 5వ బోనం

**హైదరాబాద్:** శివసత్తులు, పోతరాజు నృత్యాలు, తొట్టెల ఉరేగింపుతో తెలంగాణలో బోనాలు ఘనంగా జరుపుకుంటున్నారు. గురువారం అషాఢమాసం సందర్భంగా గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక ఎల్లమ్మ అమ్మవారికి 5వ బోనం సమర్పించారు. ఆలయ చైర్మన్ చంటిబాబు, కమిటీ సభ్యుల అధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు.జస్టిస్ బి.ఎస్. జగ్జీవన్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు జస్టిస్ బి.ఎస్. జగజ్జీవన్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు. వేల సంఖ్యలో భక్తులు కోటకు చేరు కొని అమ్మవారిని దర్శించుకొని బోనాలను, తొట్టెలను సమర్పించారు. భక్తుల కు ఇబ్బందు



లు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. జలమ ండలి అధికా రులు మంచినీటి వసతిని ఏర్పా టు చేయగా, కోటు చుట్టూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# Over Rs.50,000 crore investments secured in just 18 months in life sciences sector, says Sridhar Babu



Hyderabad: Industries Minister D Sridhar Babu said in just 18 months Telangana had secured Rs.50,000 crore and created over 60,000 jobs in the life sciences sector.Speaking at the 2nd edition of the ET Pharma Tech Innovation Conclave inauguration ceremony here on Friday, the Minister said Telangana was projected to export life sciences products worth Rs. 66,000 crore in 2024–25 financial years.Hyderabad has earned global recognition as the “Vaccine Capital of the World,” by supplying one-third of the world’s vaccines. From India’s largest Medical Devices Park, “Made in Telangana” stents and catheters are now being exported to 89 countries, including the US and Japan, he said.“Our government is committed to creating employment for five lakh individuals in rural and semi-urban regions through the life sciences sector. To achieve this, we are implementing a long-term investment strategy worth Rs. 1 lakh crore,” Sridhar Babu said.The Minister further said plans were underway to establish pharma villages in Vikarabad, Nalgonda, and Medak districts after extensive consultations with all the stakeholders.“We are in the final stages of launching a dedicated Telangana Comp rehensive Life Sciences Policy to enhance the global visibility of the Telangana brand in this sector,” he said.Telangana has already initiated AI-based pilot screening programmes for oral, breast, and cervical cancers in three districts. Encouraged by the positive outcomes, preparations were underway to extend this initiative across all government hospitals and medical colleges in the State, he added.

# Police launch mobile hospital-ambulance services in Pusuguppa village of Kothagudem district



Kothagudem: The district police launched mobile hospital-ambulance services for adivasis in remote Pusuguppa village in Cherla mandal on the Tela ngana-Chhattisgarh borders on Friday. Bhadra chalam MLA T Venkat Rao, district Collec tor Jitesh V Patil and Superintendent of Police B Rohith Raju inaugurated the facility developed at a cost of Rs 1 crore, released through Special Central Assistance fundsSpeaking on the occasion, MLA Venkat Rao lauded the SP and district police for making efforts for the welfare of the tribal people living in Maoist-affected areas of Cherla mandal. Adivasis in Pusug uppa and surrounding areas should make use of the hospital, he said.A road from Pusuguppa to Cherla, recently laid by the police, was greatly helpful to the residents of Pusug uppa and surrounding villages to go to Bhadrac halam and Kothagudem towns in case of medical emergency. Collector Patil also commended the district police for taking welfare and development programmes to the doorsteps of the tribals. The district administration was working to provide basic facilities like education, medicine and transport to the people living in Maoist-affected areas, he said.Later, SP Rohith Raju said that the police department would stand by the residents of agency areas and solve their problems. People of the border villages of Chhattisgarh, Rampuram and Bhimaram should also use the services of the hospital, he said.Bhadra chalam ASP Vikrant Kumar Singh, Cherla Inspector Raju Verma, Special Bran ch Inspectors Chennuri Srinivas, E Srinivas, SIs Narsi Reddy, Keshava and other officers and staff participated in the programme.

# Editorial: Bihar SIR — Election Commission must be fair and flexible



The key question that needs to be asked in the ongoing row over the voter revision exercise in poll-bound Bihar is why the Election Commission chose to place the burden of proof on voters. It is puzzling that the poll panel has discarded its own findings of more than two decades in registering electors as per its notified due process. Under the June 24 order issued by the EC, any person not listed in the 2003 Electoral Rolls — an estimated 2.93 crore individuals — must submit a document to prove their eligibility to vote. This is quite unprecedented. The earlier practice involved house-to-house enumeration where the head of the family would provide details of all adult members without any document supporting citizenship. Now, the EC’s move to make a distinction between pre-2003 and post-2003 defies any logic. Amid this confusion, the Supreme Court’s suggestion to include Aadhaar, Voter ID, and ration cards in the ongoing Special Intensive Revision (SIR) is a welcome development. The poll panel must accept this and adopt a more flexible approach, allowing all eligible voters to exercise their franchise. The documents suggested by the apex court are widely accessible. Of the three, Aadhaar and Election ID cards are nearly ubiquitous in Bihar, with ration cards available to nearly two-thirds of the population. Even if the EC agrees to expand the list of documents that electors are required to submit for reconfirming the Officers (EROs), the distinction made between two groups of electors, pre and post-2003, is unreasonable and needs a thorough review.While there should be no two opinions about the need for revision of electoral rolls as mandated under the Constitution, it is the timing and manner in which the EC is going about the process that have raised . Undertaking such an exercise, requiring submisfor through the backdoor”. The onus is on the EC to remove such apprehensions and set the record straight.

# No power-sharing in Telangana, says Deputy CM amid Karnataka turmoil



**Hyderabad:** In an interesting assertion, Deputy Chief Minister Mallu Bhatti Vikramarka said that unlike in Karnataka, there was no power-sharing model in Telangana. In the wake of Congress government in Karnataka hitting headlines over possible change in the leadership, the Deputy Chief Minister asserted that all the Congress Ministers in Telangana were working as a team.In an informal chat with media persons in New Delhi, he clarified that it was a policy decision not to waive the farmers’ crop loans beyond Rs. 2 lakh per family, he said. Regarding the Musi Rejuvenation Project, the Deputy Chief Minister stressed that the River Musi works would be executed at any cost and completed within the current term of the Congress government. Similarly, the Fourth City works were also being taken up, he said.Exuding confidence that there was no scope for formation of a “Double Engine Sarkar” in Telan gana, Mallu Bhatti Vikram arka said the AICC Chief Mallikarjun Kharge and AICC General Secret ary KC Venugopal had expre ssed happiness over the Telangana government’s performance.Earlier addr essing a press conference at AICC Headq uarters, the Deputy Chief Minister said the Telangana government would introduce Rohith Vemula law shortly and the law department was already working on drafting a foolproof piece of legislation.The government had already submitted a note to the court seeking permission to reopen the Rohith Vemula case and none involved in the case would be spared, he assured.He also accused former MLC and the State BJP president N Ramchander Rao of exerting pressure on local police to file cases against five students of the University of Hyderabad in the past. Unable to withstand the mounting pressure, the university management expelled Rohith Vemula and his peers from the hostel and this had forced him to die by suicide, he said, adding that Ramchander Rao is now appointed as BJP State president.

# BRS MLA slams Congress over land issues in Sangareddy



**Sangareddy:** MLA Chintha Prabhakar lashed out at the Congress government for denying benefits to farmers whose lands were acquired for land pooling and developing a layout by HMDA in Arutla, Kandi, Paslawadi and Indrakaran villages. Talking to the farmers in Sangareddy on Friday, the BRS MLA said that the government had promised to give 600 yards of land for each acre after acquiring the assigned lands from farmers in these four villages. Though the layouts were developed by HMDA, Prabhakar said that there was no progress in distributing the pattas of 600 yards to the farmers till now.The MLA said that the farmers were moving from pillar to post, requesting the officials to issue the land documents. He demanded that the government release all the benefits these farmers are eligible for.Earlier on Thursday, the Sangareddy MLA also presented a representation to Collector P Praveenya, demanding that the government stop acquiring fertile lands from farmers in Munidevuni Pally, Mandapur, Thogarapalli and Aliyabad villages of Kondapur mandal. He said that the government was taking possession of lands without giving any information to farmers.Prabhakar said that one acre of land is being sold at Rs 2.5 crore in these villages. He demanded that the government fix an appropriate compensation to the farmers before acquiring lands. Otherwise, the BRS MLA asked them to leave the fertile lands to the farmers since they were cultivating various crops here.

# 2,500 cops, 50 cameras to be deployed for Secunderabad Bonalu



**Hyderabad:** Elaborate security arrangements will be in place with a total of 2,500 police personnel and about 50 high-definition surveillance cameras for the Ujjaini Mahankali Bonalu celebrations to be held on July 13-14.North Zone DCP Reshmi Perumal said coordination meetings were already held and suggestions taken from all the departments and temple authorities to conduct a peaceful festivity.The DCP said ‘Jogins’ will have to visit the temple between 1 pm and 3 pm on July 13, and they can come directly from the Bata Showroom side for ‘aarti’ as per their customs and traditions.A total of six queue lines have been set up, and there will be two special queue lines for women carrying to the temple carrying ‘bonams’, and a maximum of five people will be allowed along with the woman coming with ‘bonam’.Teams including Dog Squad, Anti-Sabotage, She Teams, and Crime Units will be deployed to prevent any untoward incident and curb thefts and woman harassment incidents.“More than 40 CCTV cameras have been set up in the temple surroundings as well as in the areas where the processions will take place. A dedicated control room has been set up in the Mahankali police station, where officials from various departments will monitor the festivities round-the-clock,” Perumal said.

## Telangana forms committee to review staffing across government bodies, offers hope for SATG outsourced employees

**Hyderabad:** There is a ray of hope for all those outsourced employees in the Sports Authority of Telangana with the State Government constituting a committee comprising former Chief Secretary Mrs. A. Santhi Kumari, another retired IAS officer Mr. N. Siva Sankar, Mr. Sandeep Kumar Sultania, Principal Secretary to State Government, Mr. M. Raghunandan Rao, Secretary, General Administration Department to review the staff position in all the Government Departments/Corporations/PSUs /Local Bodies/Societies /Universities/ Institutions .The Committee is expected to review contract and outsourcing appointments having regard to the significant changes in the role, core functions and priorities of the Government Departments over the time.Accordingly, and in partial modification of the orders issued this committee shall make a comprehensive study induce consultation with the Secretaries to Government and HoDs of the departments and submit its report, inter alia, covering the following aspects,The Secretariat Department / Head of the Department / Corporations / PSUs /Local Bodies / Societies / Universities / Institutions – wise number of regular posts sanctioned, working and vacant and the need for their continuation, new sanctions, or modifications vis a vis the present priorities, needs and requirements.The Committee will also conduct a similar study in respect of all categories of temporary services permitted by the Government, including contractual and outsourced services, and any other issues relevant in this regard. The Finance Department will provide the necessary information to the Committee and also assist the Committee in its above exercise and the Committee may obtain such further information as may be required, from the Finance and the concerned administrative departments for the purpose of the above exercise. Surprisingly, a recommendation in June 2019 suggesting that the total number of posts allocated to SATG were 232 only out of the sanctioned strength of 557 posts were not at all sufficient for smoothing functioning of the District Administration, Headquarters and as well at newly constructed stadia in various districts of the State. The Committee may submit its report within a period of 60 days. It may be mentioned here that most of the coaches in the SATG receive a nominal salary of about Rs. 29,000, with no benefits like DA, HRA, or conveyance allowances in most cases. And, a proposal for additional posts required has been prepared on the needy basis but unfortunately the top brass handling the subject 'deferred' on flimsy grounds denying justice to the coaches fraternity itself.

## Merely supporting Pakistan not prima facie offence under BNS: Allahabad HC






**New Delhi:** The Allahabad High Court has ruled that merely showing support to Pakistan, without referring to any incident or mentioning the name of India, will not prima facie attract a penal offence under the Bharatiya Nyaya Sanhita (BNS).A Bench of Justice Arun Kumar Singh Deshwal was dealing with a bail application filed by one Riyaz, an 18-year-old boy, who was booked under Section 152 (acts endangering the sovereignty, unity, and integrity of India) of the BNS for posting an Instagram story which said, "Chahe jo ho jai sport to bas…Pakistan ka karenge (Whatever happens, we will support only… Pakistan)".In its order, noting that the Instagram post did not mention anything which indicated disrespect towards India, the Bench of Justice Deshwal said, "Merely showing support to Pakistan without referring to any incident or mentioning the name of India, will not prima facie attract the offence under Section 152 BNS.""For attracting the ingredients of Section 152 BNS, there must be a purpose by spoken or written words, signs, visible representations, the electronic communication to promote secession, armed rebellion, subversive activities or encourages feeling of separating activities or endangers the sovereignty, unity and integrity of India. Therefore, merely posting a message to simply show support for any country may create anger or disharmony among citizens of India and may also be punishable under Section 196 BNS, which is punishable up to seven years, but definitely will not attract the ingredients of Section 152 BNS," it added.The Allahabad High Court, referring to the judgement of the apex court in Imran Pratapgadhi case, reiterated that before registering a case regarding a social media post, it should be looked into as a reasonable man and decision should be based on standards of reasonable, strong-minded, firm and courageous individuals and not based on standards of people with weak and oscillating minds.It said that before invoking the Section 152 BNS, reasonable care and standards of reasonable person should be adopted as spoken words or posts on social media is also covered by the liberty of freedom of speech and expression, which should not be narrowly construed unless it is of such nature which affect the sovereignty and integrity of a country or encourages separatism.As per the applicant's counsel, the post did not lower the dignity and sovereignty of India, and merely supporting a country, even if the country is an enemy, will not attract the ingredients of Section 152 BNS. On the other hand, the prosecution argued that the social media post of the applicant encouraged separatist activity, and therefore, he is not entitled to be released on bail.Considering the young age of the applicant and taking into account that charge sheet has already been filed and without expressing any opinion on the merits of the case, the Bench of Justice Deshwal ordered the accused to be released on bail, on his furnishing a personal bond and two sureties each in the like amount, to the satisfaction to not influence witnesses and cooperate in the trial sincerely without seeking any adjournment, it cautioned the applicant to not indulge in any other criminal activity after being released on bail."The applicant shall not post any material on social media which could create disharmony among citizens of India. In case of breach of any of the above conditions, it shall be a ground for cancellation of bail," clarified the Allahabad High Court.

# Telangana: Light to moderate rains in Adilabad and Asifabad




**Adilabad/Kumram Bheem Asifabad:** Both Adilabad and Kumram Bheem Asifabad districts registered light to moderate rains from Thursday morning to Friday morning, affecting normal life.According to the website of Telangana State Development Society, Adilabad's average rainfall was gauged to be 33.1 mm. While Bheepur mandal received the highest rainfall of 76.8 mm, Jainad mandal and Sathnala had 76.1 mm and 68 mm of rainfall. Bhoraj, Bela, Narnoor, Indervelli, Adilabad Rural, Gudihathnoor, Sirikonda and Utnoor mandals recorded anywhere between 50 mm and 30 mm of rainfall. The actual rainfall of the district was 370 mm as against the normal rainfall of 320 mm from June 1 to July 11, reflecting an excess by 22 per cent.Meanwhile, Kumram Bheem Asifabad district saw the average rainfall of 26.9 mm. Asifabad mandal witnessed the highest rainfall by 60 mm, followed by Chintalamanepalli mandal, which registered 51.2 mm of rainfall. The actual rainfall of the district was measured to be 327 mm when compared to the normal rainfall of 294 mm, showing a deviation of 11 per cent.Following the rains, hilly streams swelled, hitting the connectivity of many villages in the two districts. Sedmeka Suman, an 18-year-old shepherd, was washed away in a flooding stream while returning after grazing cattle between Dimda and Kethini villages of Kumram Bheem Asifabad district. Somini, Ippalagudem and surrounding villages were cut off from the mainstream. Irrigation projects in the two districts received copious inflows. Surplus water was discharged from Mattadivagu, Sathnala and Kumram Bheem irrigation project downstream.

# Telangana: QR-coded, durable Inter pass certificate soon



**Hyderabad:** Waterproof, tear proof and tamper proof – that's what the Intermediate pass certificate cum memorandum of marks will be from the next year.The certificate is set to become more robust as the Telangana Board of Intermediate Education (TG BIE) is giving a major upgrade to the certificate with new safety features and make it durable for the lifetime.It will also have the student's colour photograph. Apart from using tear and waterproof material, the Board has also decided to enhance the certificate paper thickness from 120 GSM to 180 GSM.This change comes following instances of certificates being damaged due to flooding during monsoon season. As students' certificates were damaged during floods in Mulugu district and Hyderabad in the past, the TG BIE had issued duplicate certificates free of cost. Further, as part of the redesign, each certificate will come printed with a unique Quick Response (QR) code, which will be linked to the flooding during monsoon season. As studentsBoard's digital database. The initiative is aimed at allowing employers, educational institutions and other recruiting agencies to quickly verify a student's academic credentials."Once the QR code is scanned with a mobile phone, it connects with the database of the Board, verifying whether or not the certificate is genuine. It has also been decided to print a colour photograph of the student instead of black and white as is being done now," a senior TG BIE official also drawn up plans to integrate students' credentials on its website to allow employers, educational institutions and other recruiting agencies verify credentials of prospective employees. "Since six years' data is already available with the Centre for Good Governance, we will integrate the same to the Board's website. This will enable prospective employers to easily verify credentials of candidates on the website instead of visiting the Board's office seeking details," the senior official added.

# Telangana: NHM outsourced employees' wait for salaries continues



**Adilabad:** Outsourced employees of National Health Mission (NHM) working at primary health centres, community health centres and other government-run hospitals are waiting to receive salaries for two months.Officials said that around 4,000 second auxiliary nurse midwives (ANMs) and other staffers are working across the State under the NHM. Salaries of the second ANMs and other employees is jointly shared by both Union and State governments. While Union government bears 60 per cent of salaries, 40 per cent of the share goes to the State.Second ANMs and other employees of the mission expressed concern that they were not paid salaries for twomonths. They feared that they would be forced to wait one more month to get the salaries. They regretted that they were facing inconvenience due to the delay in getting the salaries.They urged officials to take steps to release the salaries at the earliest. They said that they were left with no option, but to borrow loans from friends and relatives to meet day-to-day expenditures. They stated that a new policy was being adopted by NHM with the regard to payment of the salaries, causing delay. They added that they were facing job security.Contract-based employees association leaders said that the State government was mulling to pay the salaries through Society (SERP). They announced that they would oppose the move if introduced. They demanded the government without delaying.Officials said that the second ANMs employees were not paid salaries as their salaries were not renewed by both union and State governments resulting in the delay. They stated that steps were being taken to sanction the salaries soon. They concurred that fund crunch of the State government was contributing to the delay of the salaries.


# మహిళల కోటాలో బీహార్ ఆదర్శం

మహిళలు విద్యావంతులైనప్పుడు మాత్రమే జనాభా పెరుగుదల అదుపు లోకి వస్తుంది. మహిళలు నిరక్షరాస్యులుగా ఉండటం వల్ల అణిచివేతకు గురౌతూ జనాభా నియంత్రణను కట్టడి చేయలేకపోతున్నారు. వారు విద్యావంతులైతేనే జనాభా నియంత్రణ సాధ్యమవుతుంది' అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 2023 జనవరిలో బీహార్ రాష్ట్రంలో సమాధాన్ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న సమయంలో వ్యాఖ్యానించడం మహిళల సాధికారతపై ఆయనకున్న అంకిత భావాన్ని తెలియజేస్తుంది. తాజాగా బీహార్‌లోని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 35 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని నితీశ్ కుమార్ నిర్ణయించడం మహిళల కోటా విషయంలో ఆదర్శబాటలో ముందడుగు వేసినట్టు స్పష్టమవుతోంది.అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగనున్నందున మహిళల ఓట్లను గుత్తగోలుగా కొల్లగొట్టడానికి ఈ ఎత్తుగడ అని విపక్షాల నుంచి విమర్శలు వస్తున్నా ఈ నిర్ణయం మహిళల జీవితాల్లో ప్రగతిదాయకమైన మార్పు తీసుకు వస్తుందని చెప్పవచ్చు. మద్యపాన నిషేధం, కులగణన వంటి బృహత్తర ప్రణాళికలను అమలులోకి తెచ్చి దేశం మొత్తం మీద ప్రత్యేకతను సాధించుకున్న బీహార్ రాష్ట్రం మరో సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. బీహార్‌లో శాశ్వత నివాసితులుగా ఉన్న స్థానిక మహిళలకే కులాలకు అతీతంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అన్ని విభాగాల పోస్టులకు ఈ ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. స్థానికత అంటే కనీసం మూడేళ్ల నుంచైనా బీహార్‌లో ఉంటున్నట్టు ఆధారాలు చూపించాలి. స్వంతగా ఇల్లు లేదా భూమి ఉండాలి. మహిళలకైతే రాష్ట్రానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగి ఉండాలి. ఈ నిర్ణయం బీహార్ రాష్ట్రేతర మహిళా ఉద్యోగులపై ఎలాంటి నష్టం కలిగించదు. ఎందుకంటే ఇదివరకే వీరు 35 శాతం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు పొందారు. ఇప్పుడు నిబంధన ప్రకారం బీహార్ నివాసులు కాని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అర్హత ఉండదు.2016 లో కూడా నితీశ్ ప్రభుత్వం మహిళలకు 35 శాతం రిజర్వేషన్ విధానాన్ని తీసుకొచ్చింది. అప్పుడు ఆర్‌జెడి, కాంగ్రెస్ మిత్రపక్షాలతో జెడి(యు) అధికార కూటమికి కూడా ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ ఉండేవారు. అప్పుడు మహిళలకు 35 శాతం రిజర్వేషన్ ముఖ్యంగా పోలీస్ రిక్రూట్‌మెంట్, కో ఆపరేటివ్ సొసైటీలు తదితర కొన్ని రంగాలకే ఈ రిజర్వేషన్ అమలు చేశారు. అంతకు ముందు 2013లో పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ అమలుకాగా, కోఆపరేటివ్ సొసైటీల్లో 50 శాతం వరకు మహిళలకు రిజర్వేషన్ కల్పించి మహిళా పక్షపాతిగా నితీశ్ పేరు తెచ్చుకున్నారు. బాలికల విద్యకు సంబంధించి ముఖ్యమంత్రి బాలికా సైకిల్ యోజన (నగదు పంపిణీ), ముఖ్యమంత్రి కన్యా ఉద్ధవ్ యోజన (విద్యార్థినులైన బాలికలకు ఆర్థిక సాయం) అమలు చేశారు.2016 లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్‌లో 'స్థానికులు' అన్న పరిమితి విధించకపోవడం విమర్శలకు దారి తీసింది. కానీ ఇప్పుడు 'స్థానికత' తప్పనిసరి చేయడంతో రాష్ట్రంలోని మహిళలకే ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం లభించింది. దేశంలోనే మూడవ అత్యధిక జనాభా కలిగిన బీహార్‌లో 2001లో 8.3 కోట్ల మంది ఉండగా, 2011 నాటికి 10.41 కోట్ల మంది ఉన్నారు. వీరిలో పురుషులు 5,42.78,157 కాగా, మహిళలు 4,98,21, 295 మంది వరకు ఉన్నారు. ఈ దశాబ్ద కాలంలో జనాభా పెరుగుదల 28.43 శాతం వరకు కనిపించింది. జనాభా వేగంగా పెరుగుతుండడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. నిరుద్యోగం, ఆర్థిక అసమానత, పరిమిత వనరులు, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలు, విద్యావకాశాలు ఇవన్నీ సవాలుగా నిలిచాయి. 2023 కులగణన ప్రకారం బీహార్‌లో అక్షరాస్యత 79.8 శాతం వరకు పెరిగింది. 2011లో 61.18 శాతం మాత్రమే ఉండేది. అంటే 18 శాతం



దశాబ్ద కాలంలోపెరిగింది.రాష్ట్ర జనాభాలో 1.57 శాతం కన్నా తక్కువ మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారు. గత నెల వరకు పోలీస్ శాఖలో 36 వేల మంది మహిళలు పని చేస్తున్నారు. 2007 నుంచి 2.5 లక్షల కన్నా ఎక్కువ మంది మహిళా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా నితీశ్ ప్రభుత్వం పాలనా సంస్థల్లో కూడా మహిళలకు పట్టం కట్టింది. పంచాయతీల్లో గత కొన్నేళ్లుగా మహిళలకు 50 శాతం కోటా కల్పించింది. మహిళా స్వయం సహాయక సంఘాలు కూడా 10 లక్షల కన్నా ఎక్కువే ఉన్నాయి.ఇక వివిధ రాష్ట్రాల్లో మహిళల ఉద్యోగ కోటాను పరిశీలిస్తే 2006లో ఉత్తరాఖండ్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా అభ్యర్థులకు 30% సమాంతర రిజర్వేషన్ కల్పించింది. ఆ రాష్ట్రంలో నివసించే స్థానిక మహిళలకే వర్తింపచేసింది. 2022 లో కర్ణాటక ప్రభుత్వం అన్ని విభాగాల్లో అవుట్ సోర్స్ మహిళా ఉద్యోగులకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసింది. డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హౌస్ కీపింగ్ సిబ్బంది, ఇతర గ్రూప్‌డి ఉద్యోగులు, డ్రైవర్లను అవుట్ సోర్సింగ్ ద్వారా నియమించింది. స్వయం ప్రతిపత్తి సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఈ రిజర్వేషన్ వర్తించేలా చర్యలు తీసుకుంది. 2022లో మహిళా దినోత్సవం సందర్భంగా త్రిపుర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో , ఉన్నత విద్యాసంస్థల్లో మహిళలందరికీ 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయించింది. 2020 లో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం పంజాబ్ సివిల్ సర్వీస్, బోర్డులు, కార్పొరేషన్లకు ప్రత్యక్ష నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను ఆమోదించింది.

# పెరుగుతున్న జనాభా.. తగ్గుతున్న వనరులు




జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నది. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది. జనాభా ఇంతై%ౌ% ఇంతింతై%ౌ% అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుం ది భూమాత భారం ఎంతని మోస్తుంది పర్యావరణ, వాతావరణ, వనరుల స్థితిగతులు ఏమవుతాయి ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది అంతా అగమ్యగో చరం. ప్రమాదకరం. ఈ ప్రశ్నలకు సమాధా నాలు కావాలి. అధిక జనాభా వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలి.ఆధునిక కాలంలో మానవ వనరులకు చాలా ప్రాధాన్యత పెరిగింది. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా వనరులు పెరగడం లేదు. ముఖ్యంగా సహజ వనరులు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. 1987 'జులై 11' న ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకుంది. ఆ రోజును 'ప్రపంచ జనాభా దినం' గా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. ఇక 1989 నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. నానాటికీ పెరుగుతున్న జనాభా.. తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించడమే 'ప్రపంచ జనాభా దినోత్సవ' ఆశయం. 2008 జూన్ 28 నాటికి ప్రపంచ జనాభా 6.7 బిలియన్ల వద్ద ఉండగా, 2012 నాటికి ఏడు బిలియన్లను చేరుకుందని ఐరాస తెలిపింది. మరో యాభై ఏళ్లలో ప్రపంచ జనాభా 9 బిలియన్లను చేరే అవకాశముందని కూడా సమితి పేర్కొంది.కాగా.. అమెరికా 304 మిలియన్ల మంది జనాభాతో మూడో స్థానంలో ఉండగా%ౌ% భారత్, చైనాలు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలక పాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా సమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. భూమండలంలో మానవజాతి అతి వేగంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనాభా నియంత్రణ, స్థిరీకరణ లాంటి అనేక విషయాలపై జనంలో అవగాహన పెంచడం, చైతన్యం తీసుకురావడం ఈ ఉత్సవ ముఖ్యోద్దేశం. జగత్తులోని జీవరాసులలోకెల్లా మానవజాతి అత్యంత తెలివైనది.మానవుడు తను జీవించడానికి ప్రకృతి సిద్ధమైన వనరులను, భూ, జల సంపదను వాడినంతగా ఈ జగత్తులో మరే ప్రాణి వాడదు. అంతేకాదు. మానవజాతి తన మనుగడ కోసం, అవసరాల కోసం, విలాసాల కోసం ఇతర ప్రాణులను కూడా సహజ వనరులతోపాటు సమూహంగా నాశనం చేయగలదు. మానవుడు తన అవసరాలు, విలాసాల కోసం అద్భుతాలను సృష్టిస్తున్నాడు. ఈ పరివర్తన వెనుక ప్రకృతి వనరుల నిర్మూలనలు, పశు, పక్ష, వృక్ష జాతి వినాశనలు, బలి దానాలు దాగి ఉన్నాయి అన్న నగ్నసత్యాన్ని విస్మరించకూడదు. జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నది. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది.జనాభా ఇంతై%ౌ% ఇంతింతై%ౌ% అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుంది భూమాత భారం ఎంతని మోస్తుంది పర్యావరణ, వాతావరణ, వనరుల స్థితిగతులు ఏమవుతాయి ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది అంతా అగమ్యగోచరం. ప్రమాదకరం. ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అధిక జనాభా వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలి. ఈ ఆలోచనలు ప్రపంచ గణాంక శాస్త్రవేత్తలను, జనాభా నియంత్రణ నిపుణులను సుమారు అర్ధశతాబ్దం క్రితమే జాగరూకల్ని చేసాయి. అప్పటి నుంచి ప్రపంచ జనాభాను కట్టుదిట్టం చేయాలని, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని ప్రపంచ దేశాలలో చర్యలు మొదలైనాయి.హద్దూ, అదుపు లేకుండా పెరిగే ప్రపంచ జనాభాను పరిశీలిస్తే ఎంతటి ప్రమాద స్థాయికి చేరుకుందో బోధపడుతుంది. తాజా గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా గడియారం ప్రకారం ప్రతి సెకనుకూ ఐదుగురు పుడుతున్నారు. ఇద్దరు చనిపోతున్నారు. అంటే ప్రపంచంలో భూమి మీద ప్రస్తుతం ఒక సెకెండుకు సగటున ముగ్గురు పెరుగుతున్నారన్నమాట. ఇంకా లోతుగా పరికిస్తే నిమిషయానికి 180 మంది, గంటకు 10,800 మంది, రోజుకు 2,59,200 మంది ప్రతి ఏడాదికి 9,46,08,000 పెరిగిపోతున్నారు. మరో పక్క భూ సంపద క్షీణిస్తున్నది. 2011 మార్చి 1వ తేదీ నాటికి మన దేశ జనాభా 121,01,99,422. అందులో పురుషులు సుమారు 62 కోట్లు కాగా, స్త్రీలు సుమారు 58 కోట్ల పైచిలుకు మాటే. ఇంకో వాస్తవం గత పదేళ్ళకాలంలో మన దేశ జనాభా 18.1 కోట్లు పెరిగింది. మన దేశ జనాభా అమెరికా, ఇండోనేషియా, బ్రెజెల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానం. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా అధికారింకంగా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోవాలి లేదా ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం, కరువు రక్కసులు పడగలిప్పడం అనివార్యం అనడంలో మరో మాట లేదు. 2024లో ప్రపంచ జనాభా 8.1 బిలియన్లుగా వుంది.ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కోసం నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. అయినా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాం.

# మాదిగలు మహారాజులు, జాంబవంతుని వారసులు

హిందు పురాణాలలోని సంకల్ప మంత్రంలో 'జంబుద్వీపే భరత వర్షే భరతఖండే పదాలు ఉచ్చరింస్తారు. వీటి ప్రకారం ఒకప్పుడు జంబుద్వీపం, అందులో భారతదేశం భాగమని అర్థమవుతుంది. మరి ఈ జంబూద్వీప భూమండలానికి తొలి మూలపురుషుడు, జాంబవ మహాచక్రవర్తి అని 'జాంబవ ఇతిహాసం' చెబుతున్నది. ఇది దక్కలి వారి మౌఖిక జానపద చరిత్ర. జాంబవంతుడు ఈ భూమికి ఆది దేవుడు, మహాప్రభువు, మహారాజు.ఈ దేశాన్ని మొదట జంబూద్వీపం అనే వారని జానపద ఇతిహాసం, మౌఖిక చరిత్ర, శాస్త్రీయ పరిశోధనలు, చరిత్రకారులు, విదేశీ సాహిత్య ఆధారాలు చెబుతున్నాయి. ఈ నేలకు మొదటగా పేరు పెట్టింది మాదిగ జాతి బిడ్డని, మన ఉనికిని, గొప్పతనాన్ని చాటిచెపుతున్నాయి. నేటి మాదిగలు జాంబవంతుని వారసులు,




జాంబవంతుని వారసత్వంగా వచ్చిందే ఈ మానవజాతి. అందుకే సమస్త మానవాళి గురించి జరిపే ప్రపంచ జనాభా దినోత్సవ రోజైన జులై 11 జాంబవంతుని జయంతినీ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నారు. జంబుద్వీపం అంటే కేవలం భారత ఉపఖండమే కాదు. ఇందులో ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా ఉండేవి.భరతవర్షం అని పిలబడే భారతదేశం కూడా భాగమే. భారతదేశం ఈజిప్టు, అఫ్ఘానిస్తాన్, బలుచిస్తాన్, ఇరాన్, సుమేరియా, క్యాస్పియన్ సముద్రం వరకు వ్యాపించి ఉండేది. జంబుద్వీపానికి మొదటి పాలకుడు జాం బవంతుడు.ఆయనే భూ మిపై మానవ నాగరికతను, సంస్కృతిని, విలువలను నెలకొల్పాడని చరిత్ర చెబుతుంది. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని నేర్పిన గొప్ప మహనీయుడు. గణతంత్ర విలువల ద్వారా రాజ్యాన్ని పాలించిన రాజు. మనుషులకు ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించిన గొప్ప దేవుడు. కుల, మత, వర్ణ భేదాలు లేకుండా మనుషుల మధ్య ప్రేమను నింపి, మానవ విలువలతో రాజ్యాన్ని ఏలాడు. స్త్రీలను గౌరవించే మాతృస్వామ్య వ్యవస్థ కేంద్రంగా జాంబవ చక్రవర్తులు రాజ్యపరిపాలన చేసేవారు.

# చంగూర్ బాబా అకౌంట్లలో 106 కోట్లు దర్యాప్తు చేపడుతున్న ఈడీ



**లక్నో:** జమాలుద్దీన్ అలియాస్ చంగూర్ బాబాపై .. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. అక్రమంగా మత మార్పిడులకు పాల్పడినట్లు చంగూర్ బాబాపై ఆరోపణలు ఉన్నాయి. విదేశీ నిధులను కూడా భారీగా సేకరించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన యాంటీ టెర్రర్ స్క్వాడ్ 2024లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. చంగూర్ బాబాను కరీముల్లా షా అని కూడా పిలుస్తున్నారు. బలరాంపూర్‌లో ఉన్న చాంద్ ఔలియా దర్గాలో అధిక సంఖ్యలో మతమార్పిడులకు పాల్పడినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి.సైకాలజికల్ వ్యూహాలు, మతపరమైన చర్చలు, విదేశీ నిధులతో .. ఆర్థికంగా వెనుకబడిన వారిని మార్చే ప్రయత్నం చేశాడు. ఎక్కువగా ఎస్సీలను ఇస్లాంలోకి మళ్లించినట్లు తెలుస్తోంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈడీ దర్యాప్తు మొదలుపెట్టింది. చంగూర్ బాబాతో పాటు అతని అనుచరులకు చెందిన 40 బ్యాంకు అకౌంట్లలో 106 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఎక్కువ శాతం డబ్బు పశ్చిమాసియా నుంచి అందినట్లు తెలుస్తోంది.చంగూర్ బాబా, నీతూ అలియాస్ నస్రీన్‌ను.. జూలై 5వ తేదీన లక్నోలో ఏటీఎస్ అధికారులు అరెస్టు చేశారు. అతనికి చెందిన అనేక ప్రాపర్టీలను ప్రభుత్వం ధ్వంసం చేస్తోంది. బ్యాంకులు, స్థానిక అధికారుల నుంచి ఈడీ అదనపు సమాచారాన్ని సేకరిస్తున్నది.

# మేడిగడ్డకు భారీ వరద



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో ప్రాణహిత నది పరవళ్లు తొక్కుతోంది. దీంతో గోదావరి నది నిండుకుండలా ప్రవహిస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద గురువారం సాయంత్రం 6.65 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో 85 గేట్లను ఎత్తి అంతే నీటిని వదులుతున్నారు. కాళేశ్వరం వద్ద గోదావరి 10.6 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం గోదావరి నీటి మట్టం 25.8 అడుగులకు చేరింది. గద్వాల జిల్లాలో కృష్ణా నదిపై ఉన్న జూరాల జలాశయానికి 1.07 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. 12 గేట్లు ఎత్తి, విద్యుత్ ఉత్పత్తి చేస్తూ, కాల్వల ద్వారా 1.13 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. 9 టీఎంసీల సామర్థ్యానికిగాను ప్రాజెక్టులో 7.4 టీఎంసీల నీరు ఉంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు 1.75 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. మూడు గేట్లను పది ఫీట్ల మేర ఎత్తడంతో పాటు విద్యుదుత్పత్తి చేస్తూ, పోతిరెడ్డిపాడు, ఎంజీకేఎల్ఐ ద్వారా 1,70,347 క్యూసెక్కులను వదులుతున్నారు. ప్రాజెక్టులో 203.4 టీఎంసీల నీరు ఉంది. నాగార్జున సాగర్‌కు 1,20,191 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. వరద ఇలాగే కొనసాగితే శుక్రవారం సాయంత్రం ప్రాజెక్టు నీటి మట్టం (546 అడుగులు) గేట్లనజూరాల జలాశయాం తాకనుంది. సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు(312టీఎంసీలు) కాగా గురువారం సాయంత్రానికి 541.20 అడుగులు(190.8 టీఎంసీలు)గా ఉంది. ఎడమ కాల్వ ద్వారా 3,202 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,500 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 4,204 క్యూసెక్కులు.. మొత్తంగా 8,906 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కృష్ణాకు వరద పోటెత్తుతుండటంతో ఆ నదిపై ఉన్న జలవిద్యుత్ కేంద్రాల్లో గురువారం 26 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది.ఆదిలాబాద్ జిల్లాలో జోరు వాన..ఆదిలాబాద్ జిల్లాలో నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం ముసురు వాన పడింది. అత్యధికంగా భీంపూర్ మండలంలో 76.8 మి.మీ, జైనథ్‌లో 76.1, సాత్నాలలో 68.3, ఇంద్రవెల్లిలో 52.1, బోరజ్‌లో 51.0, నార్నూర్‌లో 47.4, బేలలో 45.4, ఆదిలాబాద్ అర్బన్‌లో 38.5 మి.మీ వర్షం కురిసింది. గాదిగూడ మండలంలో ఖడ్గి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లాలో ప్రాణహితకు వరద పోటెత్తడంతో నది సరిహద్దున ఉన్న సిర్పూర్(టి), కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు, పెంచికల్‌పేట, దహెగాం మండలాల్లో బ్యాక్‌వాటర్ ముంచెత్తడంతో వాగులు, ఒర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో బెజ్జూరు మండలంలోని 11 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రాణహిత తీరంలో సుమారు 1,500 ఎకరాల్లో పత్తి, ఇతర పంటలు నీట మునిగాయి. కుమరంభీం ప్రాజెక్టులోకి 850 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో రెండు గేట్లు ఎత్తి 880 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

# భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా



**పహల్గాం:** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సమయంలో పాకిస్థాన్ జరిపిన దాడుల్లో భారత్‌వైపు భారీగా నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా అని సివాల్ విసిరారు.చెన్నైలో జరిగిన ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవ కార్యక్రమంలో అజిత్ ధోవల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 23 నిమిషాల పాటూ జరిగిన ఈ ఆపరేషన్‌లో సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేసినట్లు చెప్పారు. అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని.. నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించినట్లు వివరించారు.'ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పై పాక్ అలా దాడి చేసింది. ఇంత నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది. కానీ భారత్‌కు ఈ ఆపరేషన్‌లో ఎలాంటి నష్టం జరగలేదు. ఏ ఒక్కటీ ధ్వంసం కాలేదు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా..? దాడి తర్వాత పాక్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా రాలేదు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై చిన్నగీత కూడా పడలేదు' అని అజిత్ ధోవల్ వ్యాఖ్యానించారు.

# పట్టణంలో డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తే అధికారులపై చర్యలు : కలెక్టర్ విజయేంద్ర బోయి



**మహబూబ్ నగర్ జిల్లా :** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఏ ఒక్క డెంగ్యూ కేసు నమోదైన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి హెచ్చరించారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రతిరోజు ఓపీ రోగులు ఎంతమంది వస్తున్నారు. వివరాలు డాక్టర్ శరత్ చంద్రను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో పర్యటించి ఇంటి సమీపంలో విపరీతంగా మొక్కలు, చెత్తచెదారాలు ఉండటంతో కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే సంబంధిత ఇంటి యాజ మాన్లతో మాట్లాడి వారి ప్రాంగణంలో ముళ్ళ చెట్లను,పొదలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కాలంలో పర్యటించి డ్రైనేజీలో చెత్తాచెదారం పారవేయవద్దని ఇంటి యజమానులకు సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండటంపై ఆగ్రహం మీనుగువాని పల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 29 మంది విద్యార్థులు ఉండటంపై పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, ఒకే గది ఉండడంతో చాలామంది విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతు న్నారని వివరించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు వెంటనే పూర్తి అయ్యే విధంగాచర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం మండల పరిధిలోని డోకూర్ గ్రామ సమీపంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలి ంచారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ఉన్నారు.

# ఒక్కసారిగా పోలీస్ స్టేషన్‌కు 70 మంది విద్యార్థులు




**సూర్యాపేట జిల్లా :** సాధారణంగా నేరాలు , గొడవలు జరిగితే పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతారు. సమస్యల సాధన కోసం పాఠశాల విద్యార్థులు నిరసన ప్రదర్శనలు చేస్తారు. అవసరమైతే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తారు. కానీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లే సమస్యలు పాఠశాల విద్యార్థులకు ఉండవు. కానీ ఇక్కడి విద్యార్థులు మాత్రం పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కారు. తమ సమస్యపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ విద్యార్థులకు వచ్చిన సమస్య ఏంటి. ఎవరిపై విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారో.. తెలుసుకోవాలంటే ఏ స్టోరీ చదవాల్సిందే.ఆత్మకూరులో సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఉంది. ఈ హాస్టల్‌లో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 5 నుంచి 10 తరగతి చదువుకునే 70 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు సరిపడ భోజనాన్ని హాస్టల్ సిబ్బంది సిద్ధం చేయాల్సి ఉంటుంది. కానీ కొన్ని రోజులుగా హాస్టల్ సిబ్బంది కేవలం 50 మంది విద్యార్థులకు సరిపడే భోజనాలు మాత్రమే సిద్ధం చేస్తున్నారు. దీంతో పాఠశాల నుంచి త్వరగా వచ్చిన మొదటి 50 మంది విద్యార్థులకు మాత్రమే భోజనం సరిపోతోంది. మిగిలిన 20 మంది విద్యార్థులు భోజనం లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థులకు ఏం చేయాలో అర్థం కాలేదు. చివరికి హాస్టల్ వార్డెన్ రవి కుమార్ దృష్టికి తీసుకుపోయే ప్రయత్నం చేశారు. అయినా హాస్టల్లోనే 70 మంది విద్యార్థులకు సరిపడా భోజనం మాత్రం సిబ్బంది వండడం లేదు. దీనిపై తీవ్ర నిరాశకు గురైన విద్యార్థులు సిబ్బందిని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా మాట్లాడారు. హాస్టల్ వార్డెన్ రవికుమార్‌ను సంప్రదించే ప్రయత్నం చేశారు. ఆయన అందుబాటులోకి రాకపోవడంతో విసిగిపోయి హాస్టల్‌లో భోజనం పెట్టకపోవడంతో హాస్టల్ విద్యార్థులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు.హాస్టల్‌లో తమకు సరిపడా భోజనం పెట్టడం లేదంటూ వార్డెన్ రవికుమార్‌పై విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న ఎస్సై శ్రీకాంత్.. విద్యార్థులతో కలిసి హాస్టల్‌కు వెళ్లారు. హాస్టల్ పరిస్థితిని పరిశీలించిన ఎస్సై శ్రీకాంత్.. విద్యార్థుల ఫిర్యాదును వార్డెన్ రవి కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. పోలీసుల సమాచారంతో హాస్టల్‌కు చేరుకున్న వార్డెన్.. విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశాడు. అయితే వార్డెన్ స్థానికంగా అందుబాటులో ఉండకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని విద్యార్థులు స్పష్టం చేశారు. విద్యార్థుల ఫిర్యాదుపై, హాస్టల్ వార్డెన్‌పై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, హాస్టల్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పోలీసులు వార్డెన్‌ను హెచ్చరించారు.ఈ ఘటనపై విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దయారాణి తెలిపారు విద్యార్థులు కడుపు నింపుకోవడానికి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి, హాస్టల్ వార్డెన్ల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. భోజన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత గల అధికారులు, నిర్లక్ష్యం వహిస్తే, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉంటూ విద్యార్థుల బాధ్యత చూడాల్సిన వార్డెన్‌పై ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించి , హాస్టల్ నిర్వహణలో పారదర్శకతను, బాధ్యతాయుతమైన విధానాలను తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# నానో ఎరువులతో మెరుగైన దిగుబడి : ఇఫ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్




**అనంతగిరి, జులై 11 :** నానో ఎరువుల వినియోగంతో మెరుగైన దిగుబడి సాధించవచ్చునని ఇఫ్కో సూర్యాపేట జిల్లా మేనేజర్ ఏ.వెకటేశ్, కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లికి చెందిన శాస్త్రవేత్త కిరణ్, ఎంఈ మార్క్‌ఫెడ్ దేవేందర్ అన్నారు. అనంతగిరి మండల కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా, డీఏపీ వినియోగంపై శుక్రవారం మునగాల, హుజూర్‌నగర్, మేళ్లచెర్వు, కోదాడ బ్రాంచ్‌ల సెక్రటరీలు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత దేశానికి గర్వకారణం అన్నారు.సత్వర ప్రయోజనం నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, నానో యూరియాను ఎలా ఉపయోగించాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, అధిక దిగుబడి సాధ్యమౌతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఏఓ అందె సతీశ్ పాల్గొన్నారు.

# తలలో త్రిశూలం దిగి బాలుడు మృతి



**మహారాష్ట్ర** భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ అభం శుభం తెలియని ఓ చిన్నారి నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తమ్ముడు, మరదలు గొడవ పడుతుండటంతో అడ్డుకోవడానికి వచ్చిన బావపైకి మరదలు త్రిశూలం విసిరింది. ఆ త్రిశూలం తలలో గుచ్చుకుని బావ కొడుకు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మహారాష్ట్ర లోని అహ్మద్‌నగర్ జిల్లా లో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. అహ్మద్‌నగర్ జిల్లాలోని కేడ్‌గావ్ గ్రామం అంబెగావ్ రిహాబిలిటేషన్ కాలనీకి చెందిన సచిన్ మెంగ్వాడే, పల్లవి మెంగ్వాడే ఇద్దరూ భార్యాభర్తలు. గురువారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవను ఆపేందుకు సచిన్ మెంగ్వాడే అన్న నితిన్ మెంగ్వాడే, అతడి భార్య భాగ్యశ్రీ ప్రయత్నించారు. ఈ క్రమంలో అప్పటికే ఆగ్రహంతో ఊగిపోతున్న పల్లవి మెంగ్వాడే తన బావ నితిన్ మెంగ్వాడే పైకి త్రిశూలం విసిరింది.దాంతో ఆ త్రిశూలం నుంచి తప్పించుకునేందుకు నితిన్ మెంగ్వాడే పక్కకు జరిగాడు. అయితే నితిన్ వెనుకాలే తన తల్లి భాగ్యశ్రీ చంకలో ఉన్న 11 నెలల బాలుడు అవధూత్ మెంగ్వాడే తలలోకి ఆ త్రిశూలం దూసుకెళ్లింది. దాంతో అవధూత్ విలవిల్లాడుతూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పల్లవి మెంగ్వాడే, సచిన్ మెంగ్వాడేపై కేసులు బుక్ చేశారు. ఘటనపై ప్రశ్నించేందుకు నితిన్ మెంగ్వాడేను కూడా అదుపులోకి తీసుకున్నారు.

# ఫ్రీడమ్ ఫైటర్స్‌ను ఉగ్రవాదులుగా బెంగాల్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు




**పశ్చిమబెంగాల్ :** రాష్ట్రంలోని ఓ ప్రభుత్వ యూనివర్సిటీ నిర్వహించిన పరీక్షల్లో హిస్టరీ ప్రశ్న పత్రంలో ఫ్రీడమ్ ఫైటర్స్‌ను అవమానించేలా ఓ ప్రశ్న అడిగారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆ ప్రశ్నలో ఉగ్రవాదులు గా పేర్కొన్నారు. దీనిపై బెంగాల్‌లోని ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. తృణమూల్ సర్కారు ఫ్రీడమ్ ఫైటర్స్‌ను అవమానిం చిందని బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నేత సువేంధు అధికారిమండిపడ్డారు.పశ్చిమ మిడ్నాపూర్‌లోని విద్యాసాగర్ యూనివర్సిటీ మరోసారి స్వాతంత్ర్య సమరయోధులను అవమానించేలా ప్రశ్న ఇచ్చిందని సువేందు విమర్శించారు. ఈ మేరకు ఆ ప్రశ్నపత్రాన్ని ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో.. 'స్వాతంత్ర్య సమరయోధుల దాడిలో మరణించిన ముగ్గురు మిడ్నాపూర్ జిల్లా మెజిస్ట్రేట్‌ల పేర్లను తెలుపండి' అని అడగడానికి బదులుగా.. 'తిరుగుబాటుదారుల/ఉగ్రవాదుల దాడిలో మరణించిన ముగ్గురు మిడ్నాపూర్ జిల్లా మెజిస్టేట్‌ల పేర్లను తెలుపండి' అని అడిగారు.అయితే ఈ ప్రశ్నపై యూనివర్సిటీ వీసీ దీపక్ కుమార్ కౌర్ స్పందించారు. టైపికల్ తప్పదం వల్ల తప్పుడు ప్రశ్న వచ్చిందని తెలిపారు. అయితే జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన విషయం కావడంతో తాము దీన్ని తేలిగ్గా తీసుకోవడం లేదని అన్నారు. ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ నుంచి తాను నివేదిక కోరానని, దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటానని చెప్పారు.

# వరదల్లో కొట్టుకుపోయిన రెండు కుటుంబాలు.. 150 కి.మీ దూరంలో మృతదేహాలు




**హిమాచల్ ప్రదేశ్** హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ను భారీ వర్షాలు అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వరదలు సంభవించాయి. ఈ వరదలకు ఇళ్లు, రహదారులు, వంతెనలు కొట్టుకుపోయాయి. దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. వారి కోసం రెస్క్యూ బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. కాగా, పది రోజుల క్రితం పంగ్లాడ్ గ్రామంలో వరదల కారణంగా రెండు కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది గల్లంతయ్యారు. వారిలో నలుగురి మృతదేహాలను 150 కిలోమీటర్ల దూరంలోని జ్వాలాపూర్ లో అధికారులు గుర్తించారు. మరో ఐదుగురి ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి జులై 6 నాటికి దాదాపు 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. 19 క్లౌడ్ బరస్ట్‌లు, 16 చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి . ఈ ప్రకృతి విపత్తులో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 91కి పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. 34 మంది గల్లంతయ్యారు. మరో 130 మంది గాయపడ్డారు. మరోవైపు జులై 16వ తేదీ వరకూ హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కాంగ్రా, సిర్మౌర్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు జులై 11 నుంచి 16 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

6 | న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక | శనివారం, జూలై 12, 2025

Saturday,july,12,2025

# గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ ఆమోదం



**హైదరాబాద్ :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంపై రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రామచందర్ రావును అధ్యక్షుడిగా ప్రకటించిన మరుక్షణమే రాజాసింగ్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన విషయం విదితమే. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు గత నెల 30న కిషన్ రెడ్డికి రాజాసింగ్ లేఖ రాశారు. ఈ లేఖను బీజేపీ అధిష్టానం ఇవాళ ఆమోదించింది. ప్రస్తుతం అమర్‌నాథ్ యాత్రలో రాజాసింగ్ ఉన్నారు. అమర్‌నాథ్ యాత్ర నుంచి రాగానే రాజాసింగ్ తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మహిళ నిరసన దీక్ష




**మధిర, జూలై 11 :** అర్హురాలైన తనకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని పేర్కొంటూ ఓ ఒంటరి మహిళ ఖమ్మం జిల్లా మధిర తాసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన దీక్ష చేపట్టింది. మండలంలోని దెందుకూరు గ్రామం, దళిత కుటుంబానికి చెందిన ఎలిజాల శిరోమణి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని మధిర తాసిల్దార్ కార్యాలయం ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి దీక్షకు కూర్చుంది. అధికార పార్టీ నాయకులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ, అవకతవకులు పాల్పడుతూ తమకు ఇల్లు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. తమ గ్రామంలో రెండంతస్తుల బిల్డింగ్ ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినట్లు తెలిపింది. అంతేకాకుండా 10 నుండి 20 ఎకరాల భూమి ఉన్న రైతులకు కూడా ఇల్లు మంజూరు అయ్యాయని, కొత్త రేషన్ కార్డు రాని వారికి, ఒకే ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురికి కూడా ఇల్లు మంజూరు అయినట్లు తెలిపింది. పొలాలు పక్కా ఇల్లు ఉన్న వారే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులా అని ఆమె ప్రశ్నించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రతి గ్రామంలో ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు, ఇల్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇల్లు ఇస్తామంటే నిజమేనని నమ్మామని, కానీ తమ గ్రామంలో అలా జరగట్లేదని వాపోయింది. నీడ లేని తమ కుటుంబానికి దయచేసి ఇల్లు ఇప్పించాలని కోరింది.

# నైజీరియన్ యువతులతో డ్రగ్స్ దందా



**హైదరాబాద్, జులై 11:** రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోన్న మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. నైజీరియా యువతితో మల్నాడ్ కిచెన్ యజమాని సూర్య డ్రగ్స్ దందా చేయించినట్లు నార్కోటిక్ బ్యూరో గుర్తించింది. డ్రగ్స్ చేరవేర్చినందుకు వెయ్యి రూపాయలు, విక్రయించినందుకు రూ.3 వేలు కమిషన్ ఇస్తున్నట్లు విచారణలో తేలింది. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని నార్కోటిక్ బ్యూరో అధికారులు కోరనున్నారు. సూర్యను విచారిస్తే ఈ కేసులో మరికొన్ని సంచలనమైన విషయాలు బయటపడే అవకాశం ఉంది.డ్రగ్స్ కేసులో ప్రమేయం ఉన్న నైజీరియన్స్‌ను హెచ్ న్యూ డిపోర్టేషన్ చేస్తోంది. డ్రగ్స్ సప్లై , విక్రయాలకు నైజీరియన్ యువతులను ఉపయోగించుకుని డ్రగ్స్ ముఠా దందా చేస్తున్నట్లు విచారణలో బయటపడింది. నైజీరియా యువతలకు కమీషన్ ఆశ చూపించి డ్రగ్స్ దందా, వ్యభిచారం చేయిస్తున్నట్లు నార్కోటిక్ బ్యూరో విచారణలో వెల్లడైంది. బెంగళూరు, ముంబై, ఢిల్లీలో 60 మంది నైజీరియా యువతులు ఏజెంట్లుగా పని చేస్తున్నట్లు గుర్తించారు. రెండేళ్లలో 19 మందిని వారి దేశాలకు తిరిగి పంపించేయగా.. అందులో ఆరుగురు యువతులు ఉన్నట్లు నార్కోటిక్ బ్యూరో గుర్తించింది.

# రైతు హామీలను అమలు చేయాలని తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా



**హన్వాడ :** గత ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్‌కార్యాలయం ఎదుట ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు బోనస్ డబ్బులు ఇవ్వలేదని ఆరోపించారు.కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొండ శివలింగం. మాజీ ఎంపీపీ వడ్ల శేఖర్, నాయకులు బుచ్చిరెడ్డి, కృష్ణయ్య గౌడ్, కుర్మిరెడ్డి, రమణారెడ్డి, వెంకటయ్య రఘురాం గౌడ్, చెన్నప్ప, వేణు ,పాల్గొన్నారు.

# జర్నలిస్టులను పార్టీ కార్యకర్తలుగా చూడడం తగదు : మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**కొల్లాపూర్ :** జర్నలిస్టులను జర్నలిస్టులుగా చూడాలి గానీ పార్టీ కార్యకర్తలుగా చూడడం మంత్రి జూపల్లి కృష్ణారావు స్థాయికి తగదని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హితవు పలికారు. శుక్రవారం కోడేరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొల్లాపూర్ నియోజక వర్గంలో ఇళ్ల స్థలాలు కావాలని దీక్షలు చేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించకుండా దీక్ష చేస్తున్న వారిని పార్టీ కార్యకర్తలుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించడం ఆయన హోదాకు, వయసుకు తగదన్నారు. 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో అత్యధిక సార్లు మంత్రి పదవులు అనుభవించి కూడా జర్నలిస్టులకు శిలాఫలకాలతోనే సరిపెట్టాడని విమర్శించారు. తను జర్నలిస్టులను జర్నలిస్టులుగా మాత్రమే చూశానన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా ఒక ప్లాట్ విలువ 20 లక్షల వరకు విలువ చేసే స్థలంలో ఇంటి స్థలాలు ఇచ్చేందుకు కృషి చేసినట్లు తెలిపారు. తను తెచ్చిన ప్రోసిడింగ్ ద్వారా ఇళ్ల స్థలాలు ఇస్తే తనకు పేరు వస్తుందని భావిస్తే ప్రొసీడింగు నూతనంగా తెచ్చి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి మీరే పేరు తెచ్చుకోవాలని ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావుకు సూచించారు. మీకు చేతనైతే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి కానీ జర్నలిస్టులను బిఆర్ఎస్ కార్యకర్తలుగా ముద్ర వేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కొల్లాపూర్ నియోజక వర్గంలో మీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు

# రేణుకా చౌదరికి ఖమ్మం కోర్టులో ఊరట



**ఖమ్మం జిల్లా:** మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి ఖమ్మం కోర్టులో ఊరట లభించింది. రేణుకా చౌదరిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుని న్యాయస్థానం కొట్టివేసింది. 2014 సంవత్సరంలో వైరా ఎమ్మెల్యే టికెట్ తమకు (భూక్య రాంజీ సతీమణి కళావతికి లేదా ఆమె భర్తకు) ఇప్పిస్తానని రేణుకా చౌదరి మోసం చేశారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు న్యాయస్థానాన్ని కళావతి ఆశ్రయించారు. ఈ కేసుపై ఖమ్మం జిల్లా కోర్టులోని ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానంలో విచారణ కొనసాగింది. నేరం రుజువు కాకపోవడంతో ఇవాళ (జులై11, శుక్రవారం) కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. రేణుకా చౌదరి తరఫున సీనియర్ న్యాయవాదులు ఎం.నిరంజన్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి ఈ కేసుని వాదించారు.జిల్లా కోర్టు వద్ద నుంచి భారీ ర్యాలీతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి రేణుకా చౌదరి చేరుకున్నారు. ఆమెకి అనుచరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేణుకా చౌదరి మాట్లాడారు. తన 62సంవత్సరాల రాజకీయ జీవితంలో ఈ కోర్టు కేసు మొదటిదని చెప్పుకొచ్చారు. నిజం అనేది ఎప్పటికైనా నిరూపితం అవుతుందని అన్నారు. నాలుగు రోజుల్లో తన గేమ్ స్టార్ట్ చేస్తానని.. ఒక్కొక్కరిని అటాడిస్తానని హెచ్చరించారు. అసలు తనపై ఈ కేసు వేయించిన వారు ఎవరో.. వారి సంగతి చెబుతానని వార్నింగ్ ఇచ్చారు రేణుకా చౌదరి.కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి..మాజీ సీఎం కేసీఆర్ ఆస్పత్రిలో ఉన్నారని.. ఆయన ఆరోగ్యం బాగుండాలని రేణుకా చౌదరి కోరుకున్నారు. కేసీఆర్ అబ్బాయి, అమ్మాయి, అల్లుడుగార్లు ఏం చేస్తున్నారో ఎలా ఉన్నారోనని పరోక్షంగా కేటీఆర్, కవిత, హరీష్‌రావులని విమర్శించారు. తెలంగాణ యువ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని ఉద్ఘాటించారు. ఎమ్మెల్సీ కవిత మీ నాయన దగ్గర ఏం మాట్లాడావని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉందని.. తనకు చాలా గర్వంగా ఉందని కొనియాడారు రేణుకా చౌదరి.స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రేణుకా చౌదరి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే, స్థానిక సంస్థల ఎన్నికలు, ఉద్యోగాల్లో బీసీలకు అవకాశాలు పెరుగుతాయని ఉద్ఘాటించారు. సమసమాజ నిర్మాణం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఉద్ఘాటించారు. అందరికీ సమాన న్యాయం, సమాన అవకాశాలు కాంగ్రెస్ నినాదమని అభివర్ణించారు. కాంగ్రెస్ విధానాలపై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోందని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పాలనని చూసి ఓర్వలేకపోతున్నారని రేణుకా చౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ల

# హైడ్రా మళ్లీ దూకుడు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం



**కూకట్‌పల్లి:** భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇవాళ (శుక్రవారం) కూకట్‌పల్లి బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని హబీబ్‌నగర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. నాలాల ఆక్రమణపై చర్యలు తీసుకున్నారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఎన్ఆర్సీ గార్డెన్ ప్రహరీ, మరో ప్రహరీ గోడని కూల్చివేశారు. ఏడుమీటర్ల నాలా ఆక్రమణకు గురైందని గుర్తించిన అధికారులు.. సదరు అక్రమ నిర్మాణాలనూ కూల్చివేశారు. నాలాలోని చెత్త, వ్యర్థాలని హైడ్రా సిబ్బంది తొలగించారు.నాళాలు ఆక్రమించి కట్టిన ప్రహరీలు, పలు కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. (జులై11) ఉదయం నుంచే హైడ్రా అధికారులు పోలీస్ బలగాల సంరక్షణలో హబీబ్‌నగర్ ప్రాంతానికి చేరుకుని ముందుగా నాళా పక్కన ఉన్న నిర్మాణాలను కూల్చివేశారు. ప్రజలు అడ్డుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. హైడ్రా సిబ్బంది జేసీబీలతో కొన్ని గంటలపాటు ఈ కూల్చివేతలని కొనసాగించారు. ఈ నిర్మాణాలను ఎందుకు కూల్చివేస్తున్నామనే దానిపై ప్రజలకు హైడ్రా అధికారులు వివరించారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయకపోతే బలగాల నాలాలోని చెత్త, వ్యర్థాలని హైడ్రా సిబ్బంది తొలగించారు. నాళాలుసంరక్షణలో హబీబ్‌నగర్ ప్రాంతానికి చేరుకుని ముందుగాభవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వస్తుందని హైడ్రా అధికారులు వెల్లడించారు.కాగా, హైదరాబాద్‌లో గడిచిన రెండు దశాబ్దాలుగా నాళాలపై అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. నీటి ప్రవాహం సాఫీగా సాగాల్సిన ప్రాంతాల్లో పలు కట్టడాలతో నాళాలు పూర్తిగా పూడిపోతున్నాయి. నాళాల్లోని మురుగునీరు బయటకు పోకుండా కొంతమంది నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. నాళాలు పూడిపోవడంతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

# జీహెచ్‌ఎంసీలో మీడియాపై ఆంక్షలు

**- స్టాండింగ్ కమిటీ సమావేశంలో సూత్రపాయ నిర్ణయం**

**- త్వరలో అధికారిక ఉత్తర్వులు**




**హైదరాబాద్ సిటీ:** జీహెచ్‌ఎంసీ కార్యాలయాల్లోకి మీడియా ప్రవేశంపై ఆంక్షలు విధించాలనే అంశంపై స్టాండింగ్ కమిటీలో చర్చ జరిగినట్టు తెలిసింది. యూట్యూబ్ చానళ్లు, డిజిటల్ పేపర్ల జర్నలిస్టులమని కార్యాలయానికి వస్తోన్న కొందరు అధికారుల విధినిర్వహణకు భంగం కలిగించడంతో పాటు.. బ్లాక్‌మెయిల్ కూడా చేస్తున్నారని పలువురు సభ్యులు స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రస్తావించారు.కొన్ని సర్కిళ్లలో పట్టణ ప్రణాళికా విభాగం చైన్‌మెన్లు, పాత్రికేయులమని చెప్పుకుంటోన్న వారు కలిసి భవన నిర్మాణదారులను వేధిస్తున్నారన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోనల్ కార్యాలయాల్లో జరిగిన విషయాలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నట్టు తెలిసింది. ఈ క్రమంలో అక్రిడిటేషన్ ఉన్న వారిని వారానికి ఒకసారి అనుమతించాలని సూత్రప్రాయ నిర్ణయానికి వచ్చినట్టు ఓ సభ్యుడు తెలిపాఇందుకు సంబంధించి త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశ ముందని తెలిసింది. కాగా, దీనిని కేంద్ర, జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో అమలు చేయనున్నట్లు తెలిసింది. ఇబ్బందులు పెట్టే మీడియా సంస్థల ప్రతినిధుల విషయంలో చర్యలు తీసుకోకుండా మొత్తం మీడియా ప్రతినిధులపై ఆంక్షలు విధించాలనే ప్రతిపాదనపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# హెచ్‌సీఏ స్కాంలో దూకుడు పెంచిన సీఐడీ




**హైదరాబాద్, జులై 11:** హెచ్‌సీఏ స్కాంలో స్పీడ్ పెంచింది. ఈ కేసులో అరెస్ట్ అయిన హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు, కోశాధికారి శ్రీనివాస్‌రావు, సీఈఓ సునీల్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ కార్యదర్శి రాజేందర్ యాదవ్ చర్లపల్లి జైలులో ఉండగా.. చంచల్ గూడ మహిళా జైలులో శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవిత ఉన్నారు. వీరందరినీ రిమాండ్‌కు తరలించింది సీఐడీ. అలాగే రిమాండ్ రిపోర్టులో నిందితులపై సీఐడీ సంచలన అభియోగాలు మోపింది. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్మోహన్ రావు నియామకాన్నే తప్పుబట్టింది. మరింత దర్యాప్తు చేసేందుకు ఈరోజు సీఐడీ అధికారులు కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేయనున్నారు. మరోవైపు నిందితులు కూడా బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేయనున్నారు. హెచ్‌సీఏ స్కాంలో అరెస్ట్ అయిన ఐదుగురిలో నలుగురు చర్లపల్లి జైలులో ఉండగా.. కవిత చంచల్ గూడ మహిళా జైలులో ఉన్నారు. ఈ ఐదుగురిని కస్టడీలోకి తీసుకుంటే హెచ్‌సీఏకు సంబంధించిన అవకతవకలు,దాఖలు చేయనున్నారు. మరోవైపు నిందితులు కూడా బెయిల హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్మోహన్ రావు ఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు సీఐడీ అధికారులు భావిస్తున్నారు.ఈ ఐదుగురిని కస్టడీలోకి తీసుకుంటే హెచ్‌సీఏకు సంబంధించిన అవకతవకలు, హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్మోహన్ రావు ఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు సీఐడీ అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈరోజు సీఐడీ కస్టడీ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. మరోవైపు ఈ స్కాంలో సీఐడీ అధికారులు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు. గౌలిపుర క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు సి.కృష్ణ యాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి జగన్మోహన్ రావు, రాజేందర్ యాదవ్, కవిత కలిసి శ్రీచక్ర క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్లబ్‌ను ఏర్పాటు చేసేందుకు ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి.. ఆ క్రికెట్ క్లబ్‌కు జగన్మోహన్ రావు అధ్యక్షుడిగా వ్యవహరించినట్లు సీఐడీ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది.

# పమాదకరంగా అనధికారిక ప్రచార బోర్డులు చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారుల



**కుత్బుల్లాపూర్ :** ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. కొంపల్లి 44వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకొని దూలపల్లి నుంచి నర్సాపూర్ రాష్ట్ర రహదారికి వెళ్లే ప్రధాన దారిలో అనధికారికంగా ప్రచార బోర్డులు, లాలీపాప్స్, బాహుబలి వంటి పెద్దపెద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా బోర్డులు, హోర్డింగులు ఏర్పాటు చేయడం ద్వారా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ రోడ్డు గుండా పెద్దపెద్ద వాహనాలతోపాటు ఇతర వాహనాలు వేల సంఖ్యలో వెళుతుంటాయి. దూలపల్లి, జీడిమెట్ల, దుండిగల్ ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామిక ప్రదేశాలకు సామాగ్రిని తరలించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అదేవిధంగా కాలేజీలు, యూనివర్సిటీలు ఉన్నాయి. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, సిబ్బంది కూడా ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. దాంతో ఈ మార్గంలో వాణిజ్య, నిర్మాణ రంగాల వారితోపాటు రాజకీయ పార్టీల నేతలు ప్రచారం కోసం పెద్ద ఎత్తున హోర్డింగులు, బోర్డులు ఏర్పాటు చేసుకుంటున్నారు.ఇవి వాహనదారుల పాలిట మృత్యుపాశాలుగా మారాయి. ఆ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులకు రాజకీయ యూటర్న్‌ల దగ్గర ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరగుతున్నాయి. గత ఆరు నెలలుగా ఈ మార్గంలో యూటర్న్‌ల వద్ద నలుగురు మృత్యువాతపడగా.. 15 మందికి పైగా ప్రమాదాలకు గురయ్యారు. దాంతో బాధిత కుటుంబాలు శోకసంద్రంలో కూరుకుపోయాయి.వాస్తవానికి ప్రచార బోర్డులు, లాలీపాప్‌లు, హోర్డింగుల గడువు ముగిసింది. అప్పటి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రచారాలు చేసుకుంటున్నారు దాంతో వాటివల్ల ప్రభుత్వానికి పైసా ఆదాయం రావడంలేదని తెలిసింది. దూలపల్లిలో రోడ్డు నడుమ లాలీపాప్‌లు 200, భారీ హోర్డింగులు 20కి పైగా అనధికారికంగా ఉన్నాయి. స్థానికులు హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో ఏప్రిల్లో మూడు భారీ హోర్డింగుల తోపాటు మరికొన్ని లాలీపాప్ ప్రకటన బోర్డులను కూల్చివేసింది. ఇదిలావుంటే ప్రకటన కర్తల నుంచి తాజా మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులు కొన్నేండ్లుగా లక్షల్లో వసూలు చేస్తున్నట్లు సమాచారం. అక్రమ వసూలు రాయుళ్ల అండదం డలతో హైడ్రా

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur
editor KANDADI MAHENDER REDDY RNI NO ; TGBIL/25/A0887, CONTACT : 94906 17666